ఆరోగ్యమే మహాభాగ్యం

అక్కా! నిన్ను అమ్మ రమ్మంటుంది

మొక్కై వంగనిది మానై వంగునా?

1. చదవండి:

కుక్క	అన్న	బొమ్మ	రొయ్య
మొక్క	గిన్నె	పద్మం	స్వర్గం
సన్యాసి	పర్వతం	నమస్కారం	స్నేహితుడు
ముక్కుపుడక	అన్నదమ్ములు	రొయ్యలకూర	

స్వరాజ్యం భార్యాభర్తలు గాంధీమహాత్ముడు

ఆరోగ్యమే మహాభాగ్యం

అక్కా! నిన్ను అమ్మ రమ్మంటుంది

2. **చూసి రాయండి:**

ఛ ______ ______ ______ ______

ఎ ______ ______ ______ ______

త్ర ______ ______ ______ ______

ర్ర ______ ______ ______ ______

వ ______ ______ ______

నమస్కారం స్నేహితుడు స్వరాజ్యం

______ ______ ______

______ ______ ______

అన్నదమ్ములు భార్యాభర్తలు మజ్జిగకవ్వం

______ ______ ______

______ ______ ______

ఆరోగ్యమే మహాభాగ్యం

____

____

మొక్కై వంగనిది మానై వంగునా?

____

____

3. సరైన అక్షరాలను ఎంచుకొని ఖాళీలు నింపండి:

అ___ (క్క, క్మ), ___ర్గం (న్వ, స్వ),

___హం(న్నే, స్నే), స___సి (న్యా, న్వా),

చె___ (య్యి, ష్యి), బొ___ (మ్మ మ్న).

4. కింది అక్షరాల సాయంతో మాటలు తయారుచేయండి:

అ, ం, న, బొ, చు, మ్మ, క్క, రె, క, య్య, వ్వ, ప, బు, కు, ర్య, న్న, త్త, లె, రో.

5. కింది హిందీ మాటలను తెలుగులో రాయండి:

अक्का, गेट्या, अन्ना, दुव्वेना, चेय्यि, बोम्मा, सन्यासि, स्वर्गम, नम्मकम, अम्मा, अन्न दम्मुलु, भार्या भर्तलु, मुक्क पुडका, स्वराज्यम, आरोग्यमे महा भग्यम्।, अक्का निन्नु अम्मा रम्मट्टुन्दि।


6. బొమ్మలు చూసి ఖాళీలు పూర్తిచేయండి:




బొ______




సర______తి



గి______



రొ______




న______



సూ______డు


7. బొమ్మల పేర్లు రాయండి:













అభ్యాసం.1

మూడు హల్లుల సంయుక్తాక్షరాలు



స్త్రీలు



లాల్‌బహదూర్ శాస్త్రి

1. చదవండి:

శాస్త్రం	ఈర్ష్య	అర్ఘ్యం	రాష్ట్రం
మేస్త్రీ	అస్త్రం	శాస్త్రజ్ఞుడు	అస్పృశ్యత

మాహాత్మ్యం　　ఆంధ్రరాష్ట్రం

అస్త్రశస్త్రాలు　　ఈర్ష్యాద్వేషాలు

స్వాతంత్ర్యం　　నాట్యశాస్త్రం

శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం

ఆంధ్రరాష్ట్రాన్ని అన్నపూర్ణ అంటారు

2. చూసి రాయండి:

స్త్రీలు ________ ________ ________ ________

ఈర్ష్య ________ ________ ________ ________

శాస్త్రం ________ ________ ________ ________

రాష్ట్రం ________ ________ ________ ________

అర్ఘ్యం ________ ________ ________ ________

అస్పృశ్యత ________ ________ ________ ________

నాట్యశాస్త్రం

____
____
____

స్వాతంత్ర్యం

____
____
____

మాహాత్మ్యం

____
____
____

అస్త్రశస్త్రాలు

____
____
____

ఆంధ్రరాష్ట్రం

____
____
____

ఈర్ష్యాద్వేషాలు

____
____
____

శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం

____

____

____

ఆంధ్రరాష్ట్రాన్ని అన్నపూర్ణ అంటారు

____

____

____

3. సరైన అక్షరాలను ఎంచుకొని ఖాళీలు నింపండి:

ఈ______(ర్ష్య, ర్ష్వ), మాహా______ (త్మ్యం, ల్మ్యం),

______లు (స్త్రీ, స్త్రీ), అ______(ర్ఘ్యం, ర్ష్యం),

రా______ (ష్ట్రం, ష్ప్రం), స్వాతం______ (ట్ర్యం, త్ర్యం).

4. కింది అక్షరాల సాయంతో మాటలు తయారుచేయండి:

అ, శా, ం, ర్ఘ్య, రా, స్త్ర, ఈ, శా, మ్మ, క్య, ష్ట్ర, గ,
ర్ష్య, త్త, క్ర, గి, న, శు, వా, చ, ర, వ్వ, ఋ త్యా, క.

5. కింది హిందీ మాటలను తెలుగులో రాయండి :

स्त्री, राष्ट्रम, ईर्यष, अस्त्र शस्त्रालु, शास्त्रज्ञुड्डु, आन्ध्र रास्ट्रम, ईर्षा द्वेषालु, आन्ध्र रास्ट्रान्नी अन्नपूर्न अन्टारु ।

6. బొమ్మలు చూసి ఖాళీలు నింపండి:



______లు




మే______

7. బొమ్మల పేర్లు రాయండి :



____




____


అభ్యాసం. 2

1. చదవండి:


ఇది ఏమిటి?
ఇది కుర్చీ.




అది ఏమిటి?
అది బల్ల.



ఇవి ఏమిటి?
ఇవి పుస్తకాలు.




అవి ఏమిటి?
అవి గడియారాలు.




ఇది ఎవరి పలక?
ఇది శర్మ పలక.




అది ఎవరి కలం?
అది సరళ కలం.



ఇవి ఎవరి కుక్కలు?
ఇవి రామారావుగారి కుక్కలు.




అవి ఎవరి పిల్లులు?
అవి సుజాతగారి పిల్లులు.
సుజాతగారు ఎవరు?
మా డాక్టరు గారు.



అది ఎవరి ఇల్లు?
అది సుబ్బారావుగారి ఇల్లు.
సుబ్బారావుగారు ఎవరు?
మా తెలుగు మాస్టరుగారు.



వీళ్లు ఎవరి పిల్లలు?
వీళ్లు వెంకయ్యగారి పిల్లలు.
వెంకయ్యగారు ఎవరు?
మా బడి బంట్రోతు.



2. కింది రెండు వరుసలను జతపరచండి.

(नीचे 'अ' में दिए गए शब्दो को 'आ' मे दिए गए शब्दो से जोडिए)

[అ]	[ఆ]
ఇది	పిల్లలు
ఇవి	బంట్రోతు
ఈయన	సరళ
ఇమె	కుక్క
వీళ్లు	పుస్తకాలు

అభ్యాసం. 3

1. చదవండి:

నువ్వు ఎవరు?
నేను విద్యార్థిని.
నీ పేరు ఏమిటి?
నా పేరు గోవిందరావు.

నువ్వు ఎవరు?
నేను గుమాస్తాని.
నీపేరు ఏమిటి?
నాపేరు రామయ్య.

మీరు ఎవరు?
మేం విద్యార్థులం
మీపేర్లు ఏమిటి?
నాపేరు సూర్యం, ఈయన పేరు కృష్ణ.

ఇతను ఎవరు?
ఇతను నా స్నేహితుడు.

అతను ఎవరు?
అతను మా బంట్రోతు.

ఈయన ఎవరు?
ఈయన మా నాన్నగారు.

ఆయన ఎవరు?
ఆయన మా అన్నయ్య.

ఈమె ఎవరు?
ఈమె నా చెల్లెలు.

ఆమె ఎవరు?
ఆమె నా భార్య.

ఈవిడ ఎవరు?
ఈవిడ మా అమ్మగారు.

ఆవిడ ఎవరు?
ఆవిడ మా అత్తగారు.

వీళ్లు ఎవరు?
వీళ్లు మా పిల్లలు.

వాళ్లు ఎవరు?
వాళ్లు విద్యార్థులు.

2. కింది రెండు వరుసలను జతపరచండి.

[అ]	[ఆ]
అది	డాక్టరుగారు.
అవి	విద్యార్థులు.
ఆయన	దేవాలయం.
ఆమె	గడియారాలు.
వాళ్లు	విద్యార్థిని.

అభ్యాసం. 4

1. చదవండి:

ఏకవచనం (एक वचन)		బహువచనం (बहु वचन)
వాడు	(वह)	వాళ్లు (वे (ब))
అతను	(वह)	
ఆయన	(वे (ए))	
వారు	(वे (ए))	
వీడు	(यह)	వీళ్లు (ये (ब))
ఇతను	(यह)	
ఈయన	(ये (ए))	
వీరు	(ये (ए))	
అది	(वह)	వాళ్లు (वे (ब))
ఆమె	(वह)	
ఆవిడ	(वे (ए))	
వారు	(वे (ए))	

ఇది	(यह)	
ఈమె	(यह)	
ఈవిడ	(ये (ए))	వీళ్లు (ये (ब))
వీరు	(ये (ए))	

అది	(वह)	అవి	(वे)
ఇది	(यह)	ఇవి	(ये)

నేను	(मैं)	నా	(मेरा)
మేము	(हम)	మా	(हमारा)
మనం	(हम)	మన	(हमारा)
నువ్వు	(तुम)	నీ	(तुम्हारा)
మీరు	(तुम (ब))	మీ	(तुम्हारा)
అతను	(वह)	అతని	(उसका)
ఆయన	(वे (ए))	ఆయన	(उनका)
వాడు	(वह)	వాడి	(उसका)
వాళ్లు	(वे (ब))	వాళ్ల	(उनका)
ఇతను	(यह)	ఇతని	(इसका)
ఈయన	(ये (ए))	ఈయన	(इनका)

వీడు	(यह)	వీడి	(इसका)
వీళ్లు	(ये (ब))	వీళ్ల	(इनका)
ఆమె	(वह (स्त्री))	ఆమె	(उसका (स्त्री))
ఈమె	(यह (स्त्री))	ఈమె	(इसका (स्त्री))
ఈవిడ	(यह (स्त्री))	ఈవిడ	(इसका (स्त्री))
అది	(वह (स्त्री))	దాని	(उसका)
ఇది	(यह)	దీని	(इसका)
అవి	(वे)	వాటి	(उनका)
ఇవి	(ये)	వీటి	(इनका)

రెండో భాగం

పాఠం. 15

మా బడి



నేను ఆరోతరగతి చదువుతున్నాను.

ఆయన శర్మగారు.

శర్మగారు మా తెలుగు మాస్టరు.

ఈయన సుబ్బారావుగారు.

సుబ్బారావుగారు మా హెడ్మాస్టరు.

ఆమె సరళగారు.

సరళగారు మా లెక్కల మాస్టరు.

అతను కొండయ్య.

కొండయ్య మా బడి బంట్రోతు.

రవి, రాము, గోపి విద్యార్థులు.

వాళ్లు నా స్నేహితులు.

సీత, గీత, వసంత విద్యార్థినిలు.

వీళ్లు నా స్నేహితురాళ్లు.

మా బళ్లో ఒక మంచి గ్రంథాలయం ఉంది.

అందులో తెలుగు, హిందీ, ఇంగ్లీషు పుస్తకాలు ఉన్నాయి.

మా బడి చుట్టూ పెద్ద మైదానం ఉంది.

అది మా ఆటస్థలం.

అభ్యాసాలు

1. **చదవండి :**

మంచి	పెద్ద	లెక్కలు	బంట్రోతు
మైదానం	విద్యార్థినిలు	స్నేహితులు	పుస్తకాలు
హెడ్మాస్టరు	గ్రంథాలయం	ఆరోతరగతి	స్నేహితురాళ్లు

ఒకటి	(एक)	ఒకటో	(पहला)
రెండు	(दो)	రెండో	(दूसरा)
మూడు	(तीन)	మూడో	(तीसरा)
నాలుగు	(चार)	నాలుగో	(चोथा)
అయిదు	(पाँच)	అయిదో	(पाँचवा)
ఆరు	(छे)	ఆరో	(छठा)
ఏడు	(सात)	ఏడో	(सातवाँ)
ఎనిమిది	(आठ)	ఎనిమిదో	(आठवाँ)
తొమ్మిది	(नौ)	తొమ్మిదో	(नौवाँ)
పది	(दस)	పదో	(दसवाँ)

2. క్రింది ఖాళీలను పూర్తిచేయండి.

(खाली स्थान भरो)

(అ) ఆమె _____గారు.

(ఆ) మాబడి __________.

(ఇ) సీత, గీత, వసంత__________.

(ఈ) అదిమా __________.

(ఉ) మా బడి చుట్టూ____________ఉంది.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) వెంకయ్య ఒక బంట్రోతు.

(ఆ) శర్మగారు లెక్కల మాస్టరు.

(ఇ) వసంత ఒక విద్యార్థిని.

(ఈ) సరళగారు హెడ్మాస్టరు.

(ఉ) మా బడి గ్రంథాలయం మా ఆట స్థలం

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) రవి	(అ) పెద్ద మైదానం ఉంది.
(ఆ) వెంకయ్య	(ఆ) ఒక విద్యార్థిని.
(ఇ) సరళగారు	(ఇ) ఒక విద్యార్థి.
(ఈ) బడి చుట్టూ	(ఈ) ఒక బంట్రోతు.
(ఉ) గీత	(ఉ) లెక్కల మాస్టరు.

5. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) శర్మగారు ఎవరు?

(ఆ) సీత, గీత, వసంత ఎవరు?


(ఇ) గ్రంథాలయంలో ఏం ఉన్నాయి?

(ఈ) బడి చుట్టూ ఏం ఉంది?

(ఉ) మీ మాస్టరు గార్ల పేర్లు రాయండి.

పాఠం. 16

మా ఊరు



మాది రామాపురం.

నా పేరు గోపాలరావు.

మా ఊరు చాలా చిన్నది.

కాని చాలా అందమైంది.

మా ఊళ్ళో దాదాపు రెండువందల ఇళ్లు ఉన్నాయి.

మా ఊరి జనాభా పదమూడు వందలు.

మా ఊళ్లో ఒక ప్రాథమిక పాఠశాల ఉంది.

ప్రభుత్వ ఆసుపత్రి ఉంది ;

పంచాయతీ కార్యాలయం ఉంది.

అందులో రేడియో కూడా ఉంది.

మా ఊరి చుట్టూ పంటపొలాలు ఉన్నాయి.

వ్యవసాయం మా ఊరి ప్రజల ముఖ్య వృత్తి.

మా ఊళ్లో రెండు మంచినీళ్ల బావులు ఉన్నాయి.

ఉప్పు నీళ్ల బావులు చాలా ఉన్నాయి.

రెండు చెరువులు కూడా ఉన్నాయి.

అన్ని వీథులకన్నా ఉత్తరపువీథి పెద్దది.

దక్షిణపువీథిలో ఒక దేవాలయం ఉంది.

అది రామాలయం.

పడమటివీథిలో చర్చి ఉంది.

ఊరి బయట మసీదు కూడా ఉంది.

మాకు కులమతభేదాలు లేవు.

అందరం కలిసికట్టుగా ఉంటున్నాం.

అందుకే మా ఊరు నాకు చాలా ఇష్టం.

అభ్యాసాలు

1. చదవండి:

వంద	చిన్న	చర్చి	తూర్పు	వృత్తి
జనాభా	రేడియో	భేదం	మతం	కులం
దక్షిణం	ఉత్తరం	పడమర	పొలాలు	మసీదు

కార్యాలయం	పంచాయతీ	ప్రభుత్వం
వ్యవసాయం	అనువత్రి	చెరువులు
పదకొండు	పదిహేడు	యాభై
పన్నెండు	పజ్జెనిమిది	అరవై
పదమూడు	పంధొమ్మిది	డెబ్బై
పధ్నాలుగు	ఇరవై	ఎనభై
పదిహేను	ముప్పై	తొంభై
పదహారు	నలభై	నూరు/వంద

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) మాది ________.

(ఆ) మా ఊరు చాలా ________.

(ఇ) అందులో______ కూడా ఉంది.

(ఈ) మా ఊళ్లో ఒక ప్రాథమిక________ఉంది.

(ఉ) పడమటివీథిలో______ఉంది.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) మా ఊరు చాలా పెద్దది.

(ఆ) దక్షిణపువీథిలో ఒక చర్చి ఉంది.

(ఇ) ప్రభుత్వ అనువత్రి ఉంది.

(ఈ) మా ఊరి జనాభా పన్నెండు వందలు.

(ఉ) మా ఊరి చుట్టూ పంటపొలాలు ఉన్నాయి.

(ఊ) మాకు కులమతభేదాలు లేవు.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) మాది	(అ) పంటపొలాలు ఉన్నాయి.
(ఆ) మా ఊరు	(ఆ) కలిసికట్టుగా ఉంటున్నాం.
(ఇ) అందరం	(ఇ) చర్చి ఉంది.
(ఈ) మా ఊరిచుట్టూ	(ఈ) రామాపురం.
(ఉ) పడమటివీథిలో	(ఉ) చాలా చిన్నది.

5. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) మీ ఊరి పేరేమిటి?

(ఆ) మీ ఊళ్లో ఎన్ని మంచినీళ్ల బావులు ఉన్నాయి?


(ఇ) మీ ఊరి జవాభా ఎంత?

(ఈ) మీ ఊళ్లో ఎన్ని చెరువులు ఉన్నాయి?

(ఉ) మీ ఊరి దేవాలయాల గురించి రాయండి.

పాఠం. 17

మీకు తెలుసా?



పొలం దున్నేవాడు - రైతు.



కుండలు చేసేవాడు - కుమ్మరి.



బట్టలు కుట్టేవాడు - దర్జీ.

నగలు చేసేవాడు - కంసాలి.




నాగలి చేసేవాడు - కమ్మరి.



కొయ్యపని చేసేవాడు - వడ్రంగి.



బట్టలు నేసేవాడు - సాలె.



బుట్టలు అల్లేవాడు - మేదరి.



సరుకులు అమ్మేవాడు - వర్తకుడు.



బట్టలు ఉతికేవాడు - చాకలి.





మందులు ఇచ్చేవాడు - వైద్యుడు.



పంచాంగం చెప్పేవాడు - పురోహితుడు.

అభ్యాసాలు

1. చదవండి

కుమ్మరి	దర్జీ	మేదరి	వడ్రంగి
వైద్యుడు	వర్తకుడు	చాకలి	పురోహితుడు
దున్ను	అల్లు	అమ్ము	ఉతుకు
కుట్టు	చెప్పు	చెయ్	నెయ్

ఆదివారం	(रविवार)
సోమవారం	(सोमवार)
మంగళవారం	(मंगलवार)
బుధవారం	(बुधवार)
గురువారం	(गुरुवार)
శుక్రవారం	(शुक्रवार)
శనివారం	(शनिवार)

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) బట్టలు కుట్టేవాడు________.

(ఆ) నరుకులు ________ వర్తకుడు.

(ఇ) మందులు ఇచ్చేవాడు ________.

(ఈ) కుండలు చేసేవాడు ________.

(ఉ) పొలం ________ రైతు.

(ఊ) నగలు చేసేవాడు ________.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) వడ్రంగి పొలం దున్నుతాడు.

(ఆ) దర్జీ బట్టలు కుట్టుతాడు.

(ఇ) పురోహితుడు మందులు ఇస్తాడు.

(ఈ) మేదరి పంచాంగం చెబుతాడు.

(ఉ) కంసాలి నగలు చేస్తాడు.

(ఊ) కుమ్మరి కుండలు చేస్తాడు.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ)	రైతు పొలం	(అ)	అల్లుతాడు.
(ఆ)	చాకలి బట్టలు	(ఆ)	చేస్తాడు.
(ఇ)	పురోహితుడు	(ఇ)	అమ్ముతాడు.
(ఈ)	కంసాలి నగలు	(ఈ)	దున్నుతాడు.
(ఉ)	వర్తకుడు సరుకులు	(ఉ)	పంచాంగం చెబుతాడు.
(ఊ)	మేదరి బుట్టలు	(ఊ)	ఉతుకుతాడు.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

(नीचे दिए गए उदाहरण के अनुसार शब्दों को बदलिए)

ఉదాహరణ (*उदाहरण*): పలక —> పలకలు

కుండ —>

నగ —>

రైతు —>

బుట్ట —>

మందు —>

కొయ్య —>

బట్ట —>

6. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) కంసాలి ఏం చేస్తాడు?

(ఆ) రైతు ఏం చేస్తాడు?

(ఇ) మందులు ఎవరు ఇస్తారు?

(ఈ) బట్టలు ఉతికేది ఎవరు?

(ఉ) సరుకులు అమ్మేది ఎవరు?

(ఊ) మేదరి ఏం చేస్తాడు?

పాఠం. 18

మా కుటుంబం



మాది ఉమ్మడి కుటుంబం.

ఈయన కర్ర సాయంతో నడుస్తున్నాడు.

ఈయనే మా తాతగారు.

పేరు సుబ్బరామయ్య.

ఈయన వెనక వస్తున్నది మానాయనమ్మ.

పేరు సీతమ్మ.

వీళ్లకి ముగ్గురు పిల్లలు.

ఒక ఆడపిల్ల, ఇద్దరు మగపిల్లలు.

మానాన్నగారు ముగ్గురిలో పెద్దవాడు.

అదిగో ఆయన్ని చూడండి !

పొలం నుండి గడ్డి మోపు తెస్తున్నాడు.

ఆయనే మానాన్నగారు.

పేరు శివరామయ్య.

ఈ వైపు చూడండి !

ఒకామె పిల్లలకు అన్నం పెడుతోంది.

ఆమె మా అమ్మ, పేరు పార్వతమ్మ.

పిల్లలు గబగబ అన్నం తింటున్నారు.

వాళ్లలో ఒకతె ఆడపిల్ల.

ఇద్దరు మగపిల్లలు.

వాళ్లు మా చెల్లెలు, తమ్ముళ్లు.

అటు చూడండి !

ఒకాయన ఆవును కడుగుతున్నాడు.

ఆయన మా చిన్నాన్న.

ఆయన పక్కనే మా చిన్నమ్మ.

వాళ్లకు పిల్లలు లేరు.

మేం అందరం కలిసిఉంటున్నాం.

అభ్యాసాలు

1. చదవండి:

గడ్డి	సాయం	మోపు	పొలం
చిన్నమ్మ	చిన్నాన్న	నాయనమ్మ	పెద్దవాడు

గలగల కుటుంబం మగపిల్లలు

ఆడపిల్ల	ఉమ్మడికుటుంబం
ఒకపుస్తకం	ఒకరు/ఒకమనిషి
రెండు కలాలు	ఇద్దరు విద్యార్థులు
మూడు పిల్లులు	ముగ్గురు అబ్బాయిలు
నాలుగు కుర్చీలు	నలుగురు అమ్మాయిలు
అయిదు కాయలు	అయిదుగురు/అయిదుమంది పిల్లలు
ఆరు చీరలు	ఆరుగురు/ఆరుమంది గుమాస్తాలు
ఏడు చేపలు	ఏడుగురు/ఎనిమిదిమంది కూలీలు
ఎనిమిది పువ్వులు	ఎనమండుగురు/ఎనిమిదిమంది మనుమలు
తొమ్మిది దండలు	తొమ్మండుగురు/తొమ్మిదిమంది ఉపాధ్యాయులు
పది రూపాయలు	పదిమంది రైతులు

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) మాది _ ________కుటుంబం.

(ఆ) పొలంనుంచి____________తెస్తున్నాడు.

(ఇ) వాళ్లకు____________లేరు.

(ఈ) వీళ్ల__________పిల్లలు.

(ఉ) మా నాన్నగారు ముగ్గురిలో________________

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) మాది చిన్న కుటుంబం.

(ఆ) మా నాన్నగారు ముగ్గురిలో చిన్నవారు.

(ఇ) మా నాయనమ్మ పేరు సీతమ్మ.

(ఈ) మేం అందరం కలిసి ఉంటున్నాం.

(ఊ) ఆయన పక్కనే మా చిన్నమ్మ.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) వీళ్లకి	(అ) పిల్లలు లేరు.
(ఆ) పిల్లలు గబగబ	(ఆ) సుబ్బరామయ్య
(ఇ) వాళ్లకు	(ఇ) కలిసి ఉంటున్నాం.
(ఈ) మేం అందరం	(ఈ) అన్నం తింటున్నారు.
(ఉ) మా తాతగారి పేరు	(ఉ) ముగ్గురు పిల్లలు

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ:	గంట	—>	గంటలు
	కథ	—>	
	మేక	—>	
	పలక	—>	
	బర్రె	—>	
	ఆవు	—>	
	పిల్ల	—>	

6. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) సీతమ్మ ఎవరు?

(ఆ) ఆవును కడుగుతున్నది ఎవరు?

(ఇ) కర్ర సాయంతో నడుస్తున్నది ఎవరు?

(ఈ) గడ్డిమోపు తెస్తున్నది ఎవరు?

(ఉ) మీ ఇంట్లో ఎవరెవరు ఉన్నారు?

(ఊ) పిల్లలు ఏం చేస్తున్నారు?

పాఠం. 19

మంచి ఆహారం



పాలు మంచి పోషకాహారం.

పాలలో ఎన్నో విటమిన్లు ఉన్నాయి.

పాలు మనిషికి కావలసిన శక్తిని ఇస్తాయి.

చిన్న పిల్లలకు తల్లిపాలే ఆహారం.

తల్లి పాల తర్వాత ఆవుపాలు మంచివి.


ఆవుపాలు పల్చగా ఉంటాయి.

బర్రె పాలు చిక్కగా ఉంటాయి.

మేకపాలు జీర్ణ శక్తిని ఇస్తాయి.

గాంధీజీ మేకపాలు తాగడం మంచిదన్నారు.

పాలను కాచి తోడు వేస్తే పెరుగు అవుతుంది.
పెరుగును చిలకితే మజ్జిగ అవుతుంది.
మజ్జిగ నుండి వెన్న తీస్తారు.
వెన్న కాస్తే నెయ్యి వస్తుంది.



ఇప్పుడు పచ్చి పాల నుండి కూడా వెన్న తీస్తున్నారు.
ఇది ఒక పెద్ద పాడిపరిశ్రమ.
మన దేశంలో పాడి పరిశ్రమ బాగా అభివృద్ధిచెందుతోంది.
ముఖ్యంగా గుజరాత్‌లోనూ, హర్యానాలోనూ, ఆంధ్ర ప్రదేశ్‌లోనూ ఈ పరిశ్రమ మంచి అభివృద్ధిని సాధించింది.

1. చదవండి:

పాలు	శక్తి	తోడు	వెన్న	వెయ్యి	పాడి
మంచి	చెడు	చిక్కన	పల్చన	చిలుకు	కాయి

విటమిన్లు	చిన్నపిల్లలు	తల్లిపాలు	ఆవుపాలు
బర్రెపాలు	మేకపాలు	పచ్చిపాలు	వేడిపాలు
జీర్ణశక్తి	అభివృద్ధి	పాడిపరిశ్రమ	

జనవరి	జూలై
ఫిబ్రవరి	ఆగస్టు
మార్చి	సెప్టెంబరు
ఏప్రిల్	అక్టోబరు
మే	నవంబరు
జూన్	డిసెంబరు.

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) ఆవు పాలు ________ ఉంటాయి.

(ఆ) వెన్న కాస్తే________ వస్తుంది.

(ఇ) బర్రెపాలు______ ఉంటాయి.

(ఈ) మేకపాలు________ని ఇస్తాయి.

(ఉ) పెరుగును చిలికితే ________అవుతుంది.

(ఊ) తల్లిపాల తర్వాత ________మంచివి.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) అవుపాలు చిక్కగా ఉంటాయి.

(ఆ) పాలలో ఎన్నో విటమిన్లు ఉన్నాయి.

(ఇ) మేకపాలు జీర్ణ శక్తిని ఇస్తాయి.

(ఈ) పాలను చిలికితే వెన్నవస్తుంది.

(ఉ) పాలు మంచి పోషకాహారం.

(ఊ) బర్రెపాలు పల్చగా ఉంటాయి.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) మేకపాలు	(అ) పల్చగా ఉంటాయి.
(ఆ) బర్రెపాలు	(ఆ) నెయ్యి వస్తుంది.
(ఇ) మజ్జిగ నుండి	(ఇ) జీర్ణ శక్తిని ఇస్తాయి.
(ఈ) అవుపాలు	(ఈ) చిక్కగా ఉంటాయి.
(ఉ) వెన్నకాస్తే	(ఉ) శక్తిని ఇస్తాయి.
(ఊ) పాలు మనిషికి కావలసిన	(ఊ) వెన్న తీస్తారు.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ: కలం —> కలాలు

దేశం —>

పాఠం —>

స్నానం —>

స్థలం —>

పుస్తకం —>

బలపం —>

గ్రంథం —>

6. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) పాలు ఎటువంటి ఆహారం?

(ఆ) ఏ పాలు పిల్లలకు మంచివి?

(ఇ) పాలల్లో తోడు వేస్తే ఏమవుతుంది?

(ఈ) గాంధీజీ మేకపాలు ఎందుకు మంచివి అన్నారు?

(ఉ) పాడిపరిశ్రమ గురించి రాయండి.

(ఊ) పాలల్లో ఏముంది?

పాఠం. 20

ఆదర్శ విద్యార్థి



రాము ప్రతి రోజూ పొద్దున్నే అయిదు గంటలకు నిద్రలేస్తాడు.

వేపపుల్లతో పళ్లు తోమి, ముఖం కుడుక్కొంటాడు.

తర్వాత చల్లటి నీళ్లతో స్నానం చేస్తాడు.

చలికాలంలో చన్నీళ్ల స్నానం చేయడం చాలా కష్టం.

కాని, రాముకు ఇది చాలా ఇష్టం.

ఆరు గంటల నుండి అరగంట సేపు దేవుణ్ణి ప్రార్థిస్తాడు.

తర్వాత వేడిపాలు తాగుతాడు.

రాముకు కాఫీ, టీ అలవాటు లేదు.

ఏడునుండి ఎనిమిది దాకా పాఠాలు చదువుతాడు.

ఎనిమిదన్నరకు టిఫిన్ చేసి, బడికి పోతాడు.

బళ్లో పాఠాలు శ్రద్ధగా వింటాడు.

మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటికి వస్తాడు.

అమ్మా నాన్నలతో కలిసి భోంచేస్తాడు.

ప్రతి మనిషికీ వ్యాయామం అవసరం.

వ్యాయామం చేస్తే వంటికి మంచిది.

అందువల్ల రాము సాయంత్రం పూట బళ్లో ఆటలు ఆడతాడు.

ఆరుగంటలకు ఇంటికి వచ్చి స్నానం చేస్తాడు.

తర్వాత ఊళ్లో ఉన్న గ్రంథాలయం వైపు వెళ్తాడు.

అక్కడ ఏడు గంటలదాకా కథల పుస్తకాలు చదువుతాడు.

రాముకు కథలంటే చాలా ఇష్టం.

ఏడున్నరకు ఇంటికి చేరి తల్లిదండ్రులతో కలిసి భోంచేస్తాడు.

మర్నాటి పాఠాలు తొమ్మిదిగంటలదాకా చదువుతాడు.

రాత్రి పదిగంటలకు నిద్ర పోతాడు.

ఇది రామూ అలవాటు.

రామూ ఆదర్శ విద్యార్థి కదూ!

అభ్యాసాలు

1. చదవండి:

నిద్ర	పళ్లు	శ్రద్ధ	వళ్లు	స్నానం
మర్నాడు	ప్రార్థన	పొద్దున	చదువు	తాగు
విను	ఆడు	కథలు	అలవాటు	ప్రార్థించు

మధ్యాహ్నం	వ్యాయామం	సాయంత్రం
గ్రంథాలయం	చలికాలం	ఆదర్శవిద్యార్థి

చైత్రం	అశ్వయుజం
వైశాఖం	కార్తీకం
జ్యేష్ఠం	మార్గశిరం
ఆషాఢం	పుష్యం
శ్రావణం	మాఘం
భాద్రపదం	ఫాల్గుణం

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) రాముకు కాఫీ, టీ ________ లేదు.

(ఆ) రాము చల్లటి నీళ్లతో ________ చేస్తాడు.

(ఇ) రాము ________ తాగుతాడు.

(ఈ) రాము పాఠాలు__________వింటాడు.

(ఉ) రాముకు కథల పుస్తకాలంటే ________.

(ఊ) రాము రాత్రి పదిన్నరకు____________.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) రాము బొగ్గుతో పళ్లు తోము తాడు.

(ఆ) రాము సాయంత్రంపూట బళ్లో ఆట్లాడతాడు.

(ఇ) రాముకు కథలంటే చాలా ఇష్టం.

(ఈ) రాము వేడి పాలు తాగడు.

(ఉ) రాము బళ్లో పాఠాలు శ్రద్ధగా వింటాడు.

(ఊ) రాముకు కాఫీ, టీ అలవాటు ఉంది.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) రాము పొద్దున్నే	(అ) అలవాటులేదు.
(ఆ) రాముకు కథలంటే	(ఆ) బళ్లో ఆటలు ఆడతాడు.
(ఇ) రాముకు కాఫీ, టీ	(ఇ) అయిదు గంటలకు నిద్ర లేస్తాడు.
(ఈ) రాము చల్లటినీళ్లతో	(ఈ) దేవుణ్ణి ప్రార్థిస్తాడు.
(ఉ) రాము ఒక అరగంట	(ఉ) చాలా ఇష్ట ం.
(ఊ) రాము సాయంత్రంపూట	(ఊ) స్నానం చేస్తాడు.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ:	చదువు	—>	చదవను
	విను	—>	
	తిను	—>	
	ఆడు	—>	
	తాగు	—>	
	కడుగు	—>	
	ప్రార్థించు	—>	

6. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) రాము పొద్దున ఎన్ని గంటలకు నిద్ర లేస్తాడు?

(ఆ) రాము సాయంత్రం పూట ఏం చేస్తాడు?

(ఇ) రాము ఎన్ని గంటలకు నిద్ర పోతాడు?

(ఈ) రాము గురించి మీ అభిప్రాయం ఏమిటి?

(ఉ) రాముకు ఏ పుస్తకాలంటే బాగా ఇష్టం?

(ఊ) రాము ఏ నీళ్లతో స్నానం చేస్తాడు?

పాఠం. 21

అల్లరి సోము

మా సోము రోజూ ఉదయం ఎనిమిది గంటలకు నిద్ర లేస్తాడు.

గబగబ వంటింట్లోకి వెళ్తాడు.

అమ్మతో 'నాకు కాఫీ కావాలి' అంటాడు.

అమ్మ 'ముఖం కడుక్కో, కాఫీ ఇస్తాను' అంటుంది .

వాడు అమ్మ మాట వినడు.

'నాకు ముందు కాఫీ ఇవ్వు. తర్వాత ముఖం కడుక్కొంటాను' అంటాడు.

అమ్మ తిడుతున్నా వాడు కాఫీ తాగుతాడు.

వాడు ముఖం కడుక్కోడు; స్నానం చెయ్యడు.

వెంటనే ఇంట్లోనుండి బయలుదేరుతాడు.



పక్కింటి గోపిని పిలుస్తాడు.

ఇద్దరూ కొంచెంసేపు ఆడుకొంటారు.

ఆట మధ్యలో పోట్లాడుకొంటారు.

సోము వాడి నెత్తి మీద మట్టి పోస్తాడు.

గోపి పెద్దగా ఏడుస్తాడు.



గోపీవాళ్ల అమ్మ సోమును కొడుతుంది.

వాడు కూడా ఏడుస్తాడు.

సోమూవాళ్ల అమ్మ వాళ్ల దగ్గరికి వస్తుంది.



ఇద్దరి అమ్మలూ పోట్లాడుకొంటారు.

ఆ సమయంలో సోము ఇంట్లోకి పరుగెత్తుతాడు.

వంటింట్లో ఉన్న పళ్లు, మిఠాయిలు, మీగడ తింటాడు.

ఇంతలో అమ్మ వస్తుంది.

వాణ్ణి పట్టుకొంటుంది.



'నువ్వు అన్నీ తిన్నావా?'

'లేదమ్మా! తిన్లేదు' అంటాడు.

అమ్మ ఈ సారి వాణ్ణి కొడుతుంది.

వాడు ఏడుస్తాడు.

తర్వాత స్నానం చేసి, అన్నం తింటాడు.

కాసేపు నిద్రపోతాడు.

మధ్యాహ్నం మేం నిద్రపోతున్నప్పుడు వాడు కొన్ని అల్లరిపనులు చేస్తాడు.

మంచినీళ్లలో మట్టి కలుపుతాడు.

పలకను పొయ్యిలో వేస్తాడు.

వాడు చేసిన పనులకు అమ్మకు కోపం వస్తుంది.

సాయంత్రం నాన్నతో చెబుతుంది.



నాన్న మంచివాడు, ఏమీ అనడు.

అరె ! ఇంతకి సోము ఎవరో మీకు తెలుసా?

వాడు మా తమ్ముడు.

వాడికి ఆరేళ్లు.

అభ్యాసాలు

1. చదవండి:

అల్లరి	పిండి	గోధుమ	బావి	మట్టి
కొట్టు	దగ్గర	మధ్యన	మీగడ	పట్టుకో
పొడరు	పొయ్యి	ఏడుపు	పిలుపు	మిఠాయి
ఎంటిల్లు	ఉదయం	పోట్లాట	పరుగెత్తు	
కొంచెం	గబగబ	బయలుదేరు	కిరసనాయిలు	

లోపల	X	బయట
దగ్గర	X	దూరం
కింద	X	పైన
కుడి	X	ఎడమ
పొడుగు	X	పొట్టి
లావు	X	సన్నం
ముందు	X	వెనుక
మొదట	X	చివర
పగలు	X	రాత్రి
ఉదయం	X	సాయంత్రం

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) సోము అమ్మ మాట__________ .

(ఆ) వాడి నెత్తిమీద______పోస్తాడు.

(ఇ) గోపీవాళ్ల అమ్మ సోమును __________.

(ఈ) ఇద్దరి అమ్మలూ ________________.

(ఉ) వాడు______తమ్ముడు.

(ఊ) గోపీ _______ఏడుస్తాడు.

(ఋ) పలక ________వేస్తాడు.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) సోము పొద్దున ఆరుగంటలకు నిద్ర లేస్తాడు.

(ఆ) సోము వయసు ఆరేళ్లు

(ఇ) మంచినీళ్లలో మట్టి కలుపుతాడు.

(ఈ) పలకను నీళ్లలో వేస్తాడు.

(ఉ) పక్కింటి గోపీని పిలుస్తాడు.

(ఊ) సోము పొద్దున్నే ముఖం కడుక్కోడు.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) ఇద్దరి అమ్మలూ	(అ) కాఫీ తాగుతాడు.
(ఆ) మంచినీళ్లలో	(ఆ) సోమును కొడుతుంది.
(ఇ) గోపీవాళ్ల అమ్మ	(ఇ) పోట్లాడుకొంటారు.
(ఈ) సోమూ, గోపీ	(ఈ) మట్టి పోస్తాడు.
(ఉ) వాడి నెత్తిమీద	(ఉ) మట్టి కలుపుతాడు.
(ఊ) సోము పొద్దున్నే	(ఊ) ఆట మధ్యలో పోట్లాడుకొంటారు.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ: తిను —> తినకు

విను —>

అను —>

కొట్టు —>

నెట్టు —>

పెట్టు —>

తిట్టు —>

చదువు —>

6. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) సోము పొద్దున్నే ఏం చేస్తాడు?

(ఆ) సోము మధ్యాహ్నం ఏం చేస్తాడు?

(ఇ) సోము మంచినీళ్లలో ఏం కలుపుతాడు?

(ఈ) సోమును గోపీవాళ్ల అమ్మ ఎందుకు కొడుతుంది?

(ఉ) సోము వయసెంత?

(ఊ) గోపీ ఎవరు?

పాఠం. 22

జంతుప్రదర్శనశాల


నేను ఈమధ్య అమ్మా నాన్నలతో కలకత్తా వెళ్లాను.

అది చాలా పెద్ద నగరం.

ఆ నగరంలో జాతీయ జంతుప్రదర్శనశాల ఉంది.

మేం దాన్ని చూశాం.

అందులో రకరకాల జంతువులు, పక్షులు, పాములు ఉన్నాయి.



అన్నిటికంటే ముఖ్యంగా ఖడ్గమృగాన్ని చూడాలి.


అబ్బ! ఎంత విచిత్రంగా ఉంటుందో!

దాన్ని ఆఫ్రికాఖండం నుండి తీసుకొచ్చారు.

దాని మూతిమీద ఖడ్గం ఆకారంలో ఒక కొమ్ము ఉంది.

దాని సాయంతో శత్రువుల్ని చంపుతుంది.

ఇకపోతే కంగారూ!




దాన్ని ఆస్ట్రేలియాదేశం నుండి తీసుకొచ్చారు.

దాని మెడ చాలా పొడుగ్గా ఉంటుంది.

ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు, జిరాఫీలు, జింకలు, దుప్పులే కాకుండా, ఇంకా అనేక రకాల జంతువుల్ని కూడా చూశాం.

ఈ జంతుప్రదర్శనశాలలో రంగు రంగుల పక్షులు ఉన్నాయి.



అటువంటి వాటిని నేను ఎక్కడా చూళ్లేదు.

అందులో వింత వింత చేపలు ఉన్నాయి.


వాటిలో బంగారు రంగులో ఉండే చిన్నచేపల్ని,

పెద్ద చేపల్ని కూడా చూశాం.

అలాగే భయంకరంగా ఉండే పాముల్ని చూశాం.

వాటిలో నాగుపాము, నల్లత్రాచు,

ఆఫ్రికా పాములు ఉన్నాయి.



హాయిగా పడుకొని ఉన్న కొండచిలువల్ని చూశాం.

పాములకు దగ్గర్లో కోతులు ఉన్నాయి.

అవి మమ్మల్ని చూసి కిచకిచమన్నాయి

మేమూ నవ్వాం.

మాకు అలసట తెలియలేదు.

అభ్యాసాలు

1. చదవండి:

వింత	మూతి	శత్రువు	కొమ్ము
కంగారూ	కలకత్తా	ఖండం	మెడ
అలసట	పొడుగు	కిచకిచ	ఖడ్గమృగం
నాగుపాము	నల్లత్రాచు	కొండచిలువ	విచిత్రం

ఆఫ్రికాఖండం ఆస్ట్రేలియాదేశం

జాతీయ జంతుప్రదర్శనశాల

ఎరుపు	ఎర్రరంగు
నలుపు	నల్లరంగు
తెలుపు	తెల్లరంగు
పసుపు	పసుపురంగు
(ఆకు)పచ్చ	(ఆకు)పచ్చరంగు
నీలం	నీలిరంగు

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) కలకత్తా చాలా______నగరం.

(ఆ) ఖడ్గమృగం చాలా________ఉంటుంది.

(ఇ) పాములకు దగ్గర్లో ________ఉన్నాయి.

(ఈ) కొండచిలువలు ________పడు కొని ఉన్నాయి.

(ఉ) జంతుప్రదర్శనశాలలో_________చే పలు ఉన్నాయి.

(ఊ) కంగారూ మెడ చాలా________ఉంటుంది.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) కలకత్తా చాలా చిన్ననగరం.

(ఆ) నాగుపాము నిద్ర పోతోంది.

(ఇ) కోతులు కిచకిచమని నవ్వాయి.

(ఈ) కొండచిలువలు హాయిగా పడుకొని ఉన్నాయి.

(ఉ) ఖడ్గమృగాన్ని ఆస్ట్రేలియాదేశం నుండి తీసుకొచ్చారు.

(ఊ) కంగారూ మెడ పొట్టిగా ఉంటుంది.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) పాములకు దగ్గర్లో	(అ) పడుకొని ఉన్నాయి.
(ఆ) జంతుప్రదర్శనశాలలో	(ఆ) జంతుప్రదర్శనశాల ఉంది.
(ఇ) కంగారూ మెడ	(ఇ) కోతులు ఉన్నాయి.
(ఈ) కొండచిలువలు	(ఈ) రకరకాల పక్షులు ఉన్నాయి.
(ఉ) కలకత్తాలో జాతీయ	(ఉ) పొడుగ్గా ఉంటుంది.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ: మూతి —> మూతులు

కత్తి —>

కాకి —>

సుత్తి —>

నల్లి —>

బల్లి —>

పిల్లి —>

6. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) ఖడ్గమృగం గురించి రాయండి.

(ఆ) జంతుప్రదర్శనశాలలో ఏఏ జంతువులు ఉన్నాయి?

(ఇ) 'కంగారూ' గురించి రాయండి.

(ఈ) కొండచిలువలు ఏం చేస్తున్నాయి?

(ఉ) నాగుపాము, నల్లత్రాచులు ఏం చేస్తున్నాయి?

(ఊ) మీరు చూసిన జంతు ప్రదర్శనశాల గురించి రాయండి.

పాఠం. 23

జవహర్‌లాల్ నెహ్రూ



మన మొదటి ప్రధానమంత్రి
జవహర్‌లాల్ నెహ్రూ. ఈయన తండ్రి
మోతీలాల్ నెహ్రూ. తల్లి స్వరూపరాణి.

నెహ్రూ కుటుంబం ధనవంతుల
కుటుంబం. అందువల్ల నెహ్రూ
ఇంగ్లాండులో చదివాడు.

అప్పుడు భారతదేశాన్ని ఆంగ్లేయులు
పరిపాలిస్తున్న రోజులు.

మనదేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమం ప్రారంభమైంది.

ఆ ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారు.

నెహ్రూ కుటుంబీకులు ఆ జాతీయోద్యమంలో చేరారు.

నెహ్రూను గాంధీజీ జాతీయోద్యమంలో చేర్చారు.

నెహ్రూ భార్య కమలాదేవి.

భర్తతోపాటు ఆమె కూడా చాలా సార్లు జైలుకు వెళ్లింది.

అందువల్ల ఆమె ఆరోగ్యం చెడిపోయింది.

కొన్నాళ్లకు ఆమె చనిపోయింది.

ఎన్ని కష్టాలు వచ్చినా నెహ్రూ బాధపడలేదు.

ఎందరో దేశభక్తుల త్యాగఫలంతో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

మన దేశానికి మొదటి ప్రధానిగా నెహ్రూను నియమించారు.

కొత్తగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది;

ఏం చెయ్యాలని నెహ్రూ ఆలోచించాడు.

అందుకే ప్రణాళికలు సిద్ధం చేశాడు.

బాపూజీ ఆశయాలు, ఆదర్శాల మార్గంలో నడిచాడు.

బాపూజీ కలలకు రూపం ఇచ్చాడు.

భారతీయుల బతుకు మార్చివేశాడు.

అందుకే చిరస్మరణీయుడు మన పండిట్ నెహ్రూ.

అభ్యాసాలు

1. చదవండి:

ఆదర్శం	కలలు	ఆశయం	ప్రధాని
ఇంగ్లాండు	ప్రారంభం	ఉద్యమం	పరిపాలన
స్వాతంత్ర్యం	ఆలోచన	మార్గం	త్యాగఫలం
కమలాదేవి	స్వరూపరాణి	ప్రణాళికలు	

దేశభక్తులు	ధనవంతులు	ఆంగ్లేయులు
మోతీలాల్ నెహ్రూ	ప్రధానమంత్రి	చిరస్మరణీయుడు

ఇవ్వు	—>	ఇచ్చు
తే	—>	తెచ్చు
రా	—>	వచ్చు
చూడు	—>	చూచు

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) నెహ్రూ ____________లో చదివాడు.

(ఆ) నెహ్రూ భార్య ____________.

(ఇ) బాపూజీ కలలకు____________ఇచ్చాడు.

(ఈ) నెహ్రూ____________ సిద్ధం చేశాడు.

(ఉ) నెహ్రూ మనదేశానికి మొదటి____________.

(ఊ) నెహ్రూ కుటుంబం____________కుటుంబం.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) నెహ్రూ మనదేశానికి మొదటి ప్రధానమంత్రి.

(ఆ) నెహ్రూ అమెరికాలో చదివాడు.

(ఇ) నెహ్రూ భార్య కమలాదేవి.

(ఈ) నెహ్రూ ప్రణాళికలు సిద్ధం చేశాడు.

(ఉ) నెహ్రూ చాలా పేదవాడు.

(ఊ) నెహ్రూ జాతీయోద్యమంలో చేరాడు.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) నెహ్రూ తల్లి	(అ) మొదటి ప్రధాని.
(ఆ) నెహ్రూ భార్య	(ఆ) జైలుకు వెళ్లాడు.
(ఇ) మనదేశానికి	(ఇ) స్వరూపరాణి
(ఈ) నెహ్రూ తండ్రి	(ఈ) ధనవంతుల కుటుంబం.
(ఉ) నెహ్రూ చాలా సార్లు	(ఉ) కమలా దేవి.
(ఊ) నెహ్రూ కుటుంబం	(ఊ) మోతీలాల్ నెహ్రూ.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ : మార్గాలు —> మార్గం

ఉద్యమాలు —>

ఆశయాలు —>

రూపాలు —>

ఆదర్శాలు —>

మోసాలు —>

బాణాలు —>

6. కింది పట్టిక సాయంతో వాక్యాలు తయారుచేయండి.
(निम्न तालिका के आधार पर वाक्य बनाइए)

నేను	మంచి	తింటున్నారు
మీరు	అన్నం	అబ్బాయి
ఆయన	పుస్తకం	వాడు
ఆమె		వండుతున్నది
వాడు		చదువుతున్నాను

7. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) మన మొదటి ప్రధాని ఎవరు ?

(ఆ) నెహ్రూ తల్లిదండ్రులెవరు ?

(ఇ) నెహ్రూ ఏం అనుకొన్నాడు ?

(ఈ) నెహ్రూ ఎక్కడ చదివాడు ?

(ఉ) నెహ్రూ ఎందుకు ఉద్యమంలో చేరాడు ?

(ఊ) కమలాదేవి ఎవరు? ఆమె ఏం చేసింది.

పాఠం. 24

సంక్రాంతి పండుగ



జనవరి పధ్నాలుగో తేదీన సంక్రాంతి పండుగ వస్తుంది.

ఆ రోజు సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తాడు.

అందువల్ల ఆ రోజును 'మకర సంక్రాంతి' అంటారు.

ఈ పండుగసమయానికి రైతులపంట ఇంటికి వస్తుంది.

కాబట్టి రైతులు సంక్రాతి పండుగను సంతోషంగా జరుపుకొంటారు.

ఇది మూడు రోజులపండుగ.

మొదటి రోజు భోగి.

ఇది జనవరి పదమూడో తేదీన వస్తుంది.

ఆ రోజున అందరూ పొద్దున్నే నిద్ర లేస్తారు.

కంప, తాటాకు, పనికిరాని వస్తువులు వీథిలో
కుప్పగా పోసి మంటలు వేస్తారు.
ఈ మంటలను 'భోగిమంటలు' అంటారు
తర్వాత అందరూ తలంటు పోసుకొని కొత్తబట్టలు వేసుకొంటారు.
ఆడవాళ్లు ఇళ్లముందు రకరకాల ముగ్గులు వేస్తారు.



పొద్దున్నే వచ్చే హరిదాసుకు భిక్షం వేస్తారు.
దీనిని 'భోగికొలుసు' అంటారు.
ఈ రోజున ప్రత్యేకమైన వంటలు ఏమీ ఉండవు.
పెసరపప్పు, బియ్యం కలిపి పొంగలి తయారుచేసుకొని తింటారు.
రెండో రోజు సంక్రాంతి పండుగ.
దీన్నే 'పెద్ద పండుగ' అని కూడా అంటారు.
ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు.

రకరకాల పిండివంటలు చేసుకొని తింటారు.

పెద్దలకు, కొత్త అల్లుళ్లకు, కూతుళ్లకు బట్టలు పెడతారు.

అందరికీ దానాలు కూడా చేస్తారు.

మూడోరోజు కనుమ పండుగ.

ఇది నిజానికి పశువుల పండుగ.

రైతులకు పొలంలో సాయం పశువులే కదా!

రైతులు పొద్దున్నే పశువులను కడిగి అలంకరిస్తారు.

పసుపు కుంకుమలతో కూడా పూజిస్తారు.

కనుమ రోజున కోళ్లు, పొట్టేళ్లు, మేకపోతులను బలి ఇస్తారు.

రైతులు పొలిమేర చుట్టూ, పొలం చుట్టూ 'పొలిఅన్నం' చల్లుతారు.

పైరుకు దిష్టి తగలకుండా దిష్టి బొమ్మలు పెడతారు.

ఎడ్ల పందాలు, కోడి పందాలు జరుపుతారు.

ఆడపిల్లలు బొమ్మలకొలువు పెట్టి, గొబ్బెమ్మను పూజిస్తారు.



కనుమనాడు ఎవ్వరూ ప్రయాణం చెయ్యరు.

కనుమకు మర్నాడు ముక్కనుమ.

కాని ముక్కనుమను అందరూ పండుగగా జరుపుకోరు.

1. చదవండి:

భిక్షం	తాటాకు	భోగి	సంక్రాంతి
కనుమ	పొంగలి	మంటలు	రైతులు
పండుగ	ముక్కనుమ	ప్రత్యేకం	మేకపోతు

పొట్టేలు	హరిదాసు	కోడిపందాలు
ఎడ్లపందాలు	బొమ్మలకొలువు	పొలిఅన్నం
భోగికొలుసు	గొబ్బెమ్మ	దిష్టి బొమ్మలు
ప్రయాణం	అలంకరణ	పితృదేవతలు

అంత	—>	అందరు	—>	అంతమంది
ఇంత	—>	ఇందరు	—>	ఇంతమంది
ఎంత	—>	ఎందరు	—>	ఎంతమంది
కొంత	—>	కొందరు	—>	కొంతమంది

2. కింది ఖాళీలను పూర్తి చేయండి.

(అ) సంక్రాంతి పండుగను __________ అని అంటారు.

(ఆ) భోగినాడు ప్రజలంతా __________ నిద్రలేస్తారు.

(ఇ) సంక్రాంతి రోజున సూర్యుడు ______ లోకి ప్రవేశిస్తాడు.

(ఈ) ఈమంటల్ని ______________ అంటారు.

(ఉ) కనుమ పండుగను _____________ అంటారు.

(ఊ) కనుమనాడు ఎవ్వరూ __________ చేయ్యరు.

3. కింది వాక్యాలకు అవును/కాదురాయండి.

(అ) సంక్రాంతి పండుగ జనవరి 13వ తేదీన వస్తుంది.

(ఆ) ఇది మూడు రోజుల పండుగ.

(ఇ) కనుమనాడు ఎవ్వరూ ప్రయాణం చెయ్యరు.

(ఈ) రైతులు తమ ఇళ్ల చుట్టూ పొలి అన్నం చల్లుతారు.

(ఉ) రైతులకు పొలంపనిలో సాయం చేసేని పశువులు.

(ఊ) భోగినాడు పశువుల్ని అలంకరిస్తారు.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) భోగిపండుగ	(అ) మూడు రోజులపండుగ.
(ఆ) ఆ రోజు సూర్యుడు	(ఆ) పొద్దున్నే నిద్రలేస్తారు.

(ఇ) సంక్రాంతినాడు	(ఇ) పశువుల్ని పూజిస్తారు.
(ఈ) ఇది	(ఈ) జనవరి పదమూడో తేదీన వస్తుంది.
(ఉ) భోగినాడు ప్రజలంతా	(ఉ) పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు.
(ఊ) కనుమనాడు	(ఊ) మకరరాశిలోకి ప్రవేశిస్తాడు.

5. **కింది పదాలను సూచించినట్లు రాయండి.**

ఉదాహరణ: తెల్లన —> తెల్లనైన

ఎర్రన —>

నల్లన —>

పచ్చన —>

పుల్లన —>

చక్కన —>

పలచన —>

నున్నన —>

మెత్తన —>

సన్నన —>

6. కింది పట్టిక సాయంతో వాక్యాలు తయారుచేయండి.

రాముడు		వచ్చాడు
సీత	బడికి	వెళ్లింది
రవి	ఇంటికి	వెళ్లాడు
		పోయింది

7. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) ఇది ఎన్ని రోజుల పండుగ?

(ఆ) సంక్రాంతి పండుగ ఎప్పుడు వస్తుంది?

(ఇ) సంక్రాంతినాడు ఏం చేస్తారు?

(ఈ) భోగిరోజున ఏం చేస్తారు?

(ఉ) కనుమనాడు రైతులు ఏం చేస్తారు?

(ఊ) భోగికొలును అంటే ఏమిటి?

పాఠం. 25

భారత కోకిల



సరోజినీ దేవి 1879 ఫిబ్రవరి 13 వ తేదీన హైదరాబాదులో పుట్టింది.

ఈమె తల్లితండ్రులు అఘోరనాథ్ చటోపాధ్యాయ, వరదా సుందరి.

పువ్వు పుట్టగానే దాని పరిమళం అన్నివైపులకు వ్యాపించడం సహజం.

ఈమె తన పదకొండో ఏట ఇంగ్లీషులో కవిత్వం రాసింది.

పన్నెండో ఏట మెట్రిక్ పరీక్ష పాసైంది.

అదే సంవత్సరంలో రాసిన కవిత్వం కూడా అచ్చయింది.

ఈమె నైజాం నవాబు సాయంతో పై చదువులకు ఇంగ్లాండు వెళ్లింది.

చదువు పూర్తి చేసుకొని స్వంత దేశానికి వచ్చింది.

మన దేశం గురించి ఇతరులకు చేప్పాలనుకొంది.

ఇందు కొసం చాలా కవితలు రాసింది.

శ్రీ గోవిందరాజులు నాయుణ్ణి ప్రేమించి పెళ్లి చేసుకొంది.

ఈమె బెంగాలీ, ఆయన తెలుగువాడు.

అదే భాష, భావ, సమైక్యత అంటే.

వీళ్ల పెళ్లిని కందుకూరి వీరేశలింగం పంతులుగారు జరిపించారు.

ఆయన గొప్ప సంఘ సంస్కర్త, బ్రహ్మసమాజవాది.

సరోజినీ దేవికి ఎన్నో భాషలు తెలుసు.

ఎన్నో మహిళా సంఘాలను స్థాపించింది.

వాటిద్వారా స్త్రీ సంక్షేమం కోసం ఎంతో కృషి చేసింది.

గాంధీజీ ప్రభావం ఈమె పైన పడింది.

అప్పటినుండి గాంధీగారికి ప్రియ శిష్యురాలైంది.

దేశం కోసం సత్యాగ్రహం చేసి ఎన్నోసార్లు జైలుకు వెళ్లింది.

1947లో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

ఈమె ఉత్తర ప్రదేశ్ మొదటి గవర్నరు అయింది.

1949 మార్చి 2వ తేదీన సరోజినీదేవి చనిపోయింది.

ఈమె రచనల్ని విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ మెచ్చుకొన్నారు.

ప్రముఖ ఆంగ్ల పత్రికలు ఈమె రచనల్ని ప్రచురించాయి.

అందరూ ముక్తకంఠంతో సరోజినీ దేవిని 'భారతకోకిల' అన్నారు.

అభ్యాసాలు

1. చదవండి:

కృషి	సంస్కర్త	సంక్షేమం	ప్రభావం
గవర్నరు	విశ్వకవి	పరిమళం	కవిత్వం

సత్యాగ్రహం　　వరదాసుందరి　　భారత కోకిల

బ్రహ్మసమాజం　　మహిళా సంఘం　　సరోజినీ దేవి

అఘోరనాథ్ చటోపాధ్యాయ　　గోవిందరాజులు నాయుడు

కందుకూరి వీరేశలింగం　　రవీంద్రనాథ్ టాగూర్

కాలు	పావు	పాతిక	అర	సగం
ముక్కాలు	ముప్పావు	ముప్పాతిక	అర్థ	సగభాగం
చిట్టెడు	సోలెడు	మానెడు	తవ్వెడు	బారెడు
ముంతెడు	పిడికెడు	కుంచెడు	చామెడు	జానెడు

2. కింది ఖాళీలను పూర్తిచేయండి.

(అ) సరోజినీ దేవి ____________లో పుట్టింది.

(ఆ) మన దేశానికి 1947లో____________వచ్చింది.

(ఇ) సరోజినీ దేవి భర్త____________.

(ఈ) సరోజినీ దేవిని అందరూ ____________ అన్నారు.

(ఉ) కందుకూరి వీరేశలింగం గొప్ప ____________.

(ఊ) సరోజినీ దేవి____________లో చదవింది.

3. **కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.**

(అ) సరోజినీ దేవి బొంబాయిలో పుట్టింది.

(ఆ) కందుకూరి వీరేశలింగంగారు గొప్ప సాంఘిక సంస్కర్త.

(ఇ) సరోజినీ దేవి తన 12వ ఏట బి. ఏ. పాసైంది.

(ఈ) సరోజినీ దేవి తన 11వ ఏట కవిత్వం రాసింది.

(ఉ) సరోజినీ దేవి భర్త గోవిందరాజులు నాయుడు.

(ఊ) సరోజినీ దేవి ఆంధ్రప్రదేశ్‌కు మొదటి గవర్నరు.

4. **కింది రెండు వరుసలను జతపరచండి.**

(అ) సరోజినీ దేవికి	(అ) చాలా కవితలు రాసింది.
(ఆ) ఉత్తరప్రదేశ్ మొదటి గవర్నరు	(ఆ) గోవిందరాజులు నాయుడు.
(ఇ) 1947లో మనదేశానికి	(ఇ) సరోజినీ దేవి.
(ఈ) సరోజినీ దేవి భర్త	(ఈ) ఎన్నో భాషలు తెలును.
(ఉ) సరోజినీ దేవి	(ఉ) స్వాతంత్ర్యం వచ్చింది
(ఊ) కందుకూరి వీరేశలింగం	(ఊ) గొప్ప సాంఘిక సంస్కర్త.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ : పొట్టి —> పొట్టిగా

లావు —>

గట్టి —>

వెడల్పు —>

కురచ —>

ఎత్తు —>

బరువు —>

6. కింది పట్టిక సాయంతో వాక్యాలు తయారుచేయండి.

రాధ	నిన్న	మా ఇంటికి	వెళ్లాడు
రాజు	ఇక్కడ	నుండి	వచ్చింది
మాధవి	అక్కడ		
గోపి	మొన్న		

7. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) సరోజినీ దేవి తల్లిదండ్రులెవరు?

(ఆ) సరోజినీ దేవి ఎక్కడ పుట్టింది?

(ఇ) సరోజినీ దేవి ఎవరిని పెళ్లి చేసుకొంది?


(ఈ) సరోజినీ దేవి కవిత్వం ఎప్పుడు రాసింది?

(ఉ) ఉత్తరప్రదేశ్ మొదటి గవర్నరు ఎవరు?

(ఊ) సరోజినీ దేవి పెళ్లిని ఎవరు జరిపించారు?

పాఠం. 26

తెలుగు వెలుగులు



తెలుగు ప్రజల రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

ఈ రాష్ట్రంలో ఇరవైమూడు జిల్లాలు ఉన్నాయి.

ఈ రాష్ట్రానికి రాజధాని హైదరాబాదు.

హైదరాబాదుకు మరోపేరు భాగ్యనగరం.

ఈ నగరంలో అన్ని మతాలవాళ్లున్నారు.

ఇది అన్ని సంస్కృతులకు పుట్టినిల్లు.

తెలుగు ఎనిమిదికోట్ల ఆంధ్రుల మాతృభాష.

శాతవాహనులు మొదటి ఆంధ్రరాజులు.

తెలుగు సాహిత్యం 11వ శతాబ్దం నుండి మొదలైంది.

మహాభారతం తెలుగులో మొదటి కావ్యం.

దీన్ని నన్నయ, తిక్కన, ఎర్రనలు రాశారు.

మహాకవి పోతన భాగవతం రాశాడు.

రుద్రమదేవి, శ్రీకృష్ణదేవరాయలు తెలుగు రాజ్యాన్ని పాలించారు.


ఆ కాలం ఆంధ్ర సాహిత్య చరిత్రలో స్వర్ణయుగం.

'దేశ భాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.

ఇప్పుడు మనదేశంలో హిందీ తర్వాత తెలుగు భాషదే అగ్రస్థానం.

వ్యవసాయం తెలుగు ప్రజల జీవనాధారం.

కృష్ణ, గోదావరి ఈ రాష్ట్రంలో జీవనదులు.




నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్; నిజాంసాగర్, పోచంపాడు, సోమశిల, మైలవరం మొదలైనవి ఈ రాష్ట్రంలో ప్రసిద్ధమైన ఆనకట్టలు.

ఇక్కడ విద్యుత్తు ఎక్కువగా తయారవుతోంది.

శ్రీ శైలం జలవిద్యుత్ కేంద్రం, నాగార్జునసాగర్ జలవిద్యుత్ కేంద్రం, రామ గుండం జాతీయ తాప విద్యుత్ కేంద్రం, విజయవాడ తాప విద్యుత్ కేంద్రం, కోవ్వూరు తాప విద్యుత్ కేంద్రం వీటిలో ముఖ్యమైనవి.

విశాఖపట్టణంలో హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం, విశాఖ ఉక్కు కర్మాగారం ఉన్నాయి. ఇంకా అనేక జాతీయ కర్మాగారాలు, ప్రయోగశాలలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి.

ఈ రాష్ట్రంలో చాలా పుణ్యక్షేత్రాలు కూడా ఉన్నాయి.



తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు, బెజవాడ, శ్రీకాకుళం, సింహాచలం, అన్నవరం, ద్రాక్షారామం, భీమేశ్వరం, భద్రాచలం, శ్రీశైలం, మంత్రాలయం అందులో ముఖ్యమైనవి.

సింగరేణిలో బొగ్గు గనులు, అగ్నిగుండాలలో రాగి గనులు, గూడూరులో మైకా గనులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి.

వజ్రాలకు ప్రసిద్ధి వజ్రకరూరు. ఇది అనంతపురం జిల్లాలో ఉంది.

కృష్ణ, గోదవరి తీరప్రాంతాలలో సహజవాయువు, చమురు నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నాయి.

ఎందరో దేశభక్తులు, మహనీయులు ఈ రాష్ట్రంలో జన్మించారు.

భారతీయులకు ఈ రాష్ట్రం గర్వకారణం.

1. చదవండి:

రాగి	మైకా	ఉక్కు	చమురు	వాయువు
నన్నయ	తిక్కన	పోతన	ఎర్రన	సంస్కృతి
కావ్యం	జిల్లా	మతం	వజ్రం	విద్యుత్తు

కృష్ణా నది	గోదావరి నది	రాజధాని	శతాబ్దం
శ్రీశైలం	జీవనది	సాహిత్యం	నిక్షేపాలు
మహాకవి	భాగవతం	మహాభారతం	కర్మాగారం

స్వర్ణయుగం	రుద్రమదేవి	నిజాంసాగర్
భాగ్యనగరం	ఆంధ్రప్రదేశ్	సహజవాయువు

పుణ్యక్షేత్రం   నౌకానిర్మాణకేంద్రం   శాతవాహనులు

శ్రీకృష్ణదేవరాయలు   నాగార్జున సాగర్

అందం —> అందమైన

తెలివి —> తెలివైన

నలుపు —> నలుపైన

తెలుపు —> తెలుపైన

గుండ్రం —> గుండ్రమైన

ప్రియం —> ప్రియమైన

2. **కింది ఖాళీలను పూర్తిచేయండి.**

(అ) హైద్రాబాదుకు మరొక పేరు ______________.

(ఆ) వజ్రాలకు ప్రసిద్ధి ______________.

(ఇ) తెలుగు సాహిత్యం______________ నుండి మొదలైంది.

(ఈ) హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం______________లో ఉంది.

(ఉ) సింగరేణిలో ______________.ఉన్నాయి.

(ఊ) భాగవతాన్ని______________ రాశాడు.

3. కింది వాక్యాలకు అవును/కాదు రాయండి.

(అ) వజ్రాలకు ప్రసిద్ధి నెల్లూరు.

(ఆ) భాగవతాన్ని పోతన రాశాడు.

(ఇ) సింగరేణిలో రాగి గనులు ఉన్నాయి.

(ఈ) గూడూరులలో మైకా గనులు ఉన్నాయి.

(ఉ) తెలుగు సాహిత్యం 11వ శతాబ్దనుండి మొదలైంది.

(ఊ) భారతాన్ని నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు ఆంధ్రీకరించారు.

(ఋ) హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం విజయవాడలో ఉంది.

4. కింది రెండు వరుసలను జతపరచండి.

(అ) వజ్రాలకు ప్రసిద్ధి	(అ) మైకా గనులు ఉన్నాయి.
(ఆ) ఆంధ్రప్రదేశ్‌లో	(ఆ) ఉక్కు కర్మాగారం ఉంది.
(ఇ) హైద్రాబాదుకు మరోపేరు	(ఇ) వజ్ర కరూరు.
(ఈ) గూడురులో	(ఈ) తెలుగులో నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు రాశారు.
(ఉ) విశాఖపట్టణంలో	(ఉ) చాలా పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.
(ఊ) మహా భారతాన్ని	(ఊ) భాగ్యనగరం.

5. కింది పదాలను సూచించినట్లు రాయండి.

ఉదాహరణ : మడి —> మళ్లు

గుడి —>

ముడి —>

బడి —>

దడి —>

సుడి —>

కోడి —>

6. కింది పట్టిక సాయంతో వాక్యాలు తయారుచేయండి.

మనం		బడికి	వెళ్లాలి
వాడు	తొందరగా	ఊరికి	చేసింది
మేం	నీదానంగా	సినిమాకి	వచ్చాడు
ఈమె		వంట	పోదాం

మూడో భాగం

పాఠం. 27

సంభాషణలు

[అ] నమస్కారమండీ !

నమస్కారం, రండి.

మేం ఉత్తర భారతదేశపు విద్యార్థులం.

అలాగా ! మీరు ఇక్కడ ఏం చేస్తున్నారు ?

మేం తెలుగు నేర్చుకొంటున్నామండీ !

చాలా సంతోషం.

[ఆ] ఎవరు నువ్వు?

నేను తెలుగు విద్యార్థిని. నా పేరు రాంలాల్.

మీ తెలుగు మాస్టరుగారు ఎవరు ?

రాం సింగ్ గారు.

మీ బడి పేరేమిటి ?

గాంధీ ప్రభుత్వోన్నత పాఠశాల.

ఓహో ! నాకు తెలుసు. అది చాలామంచి బడి.

[ఇ] ఏమండీ! మీరు ఈ బళ్లో మాస్టరుగారా ?

అవును. ఎందుకు ?

నాపేరు రామశర్మ. అయిదోతరగతి చదువుతున్నాను.

నీకేం కావాలి?

నాకు ఈ బళ్లో ప్రవేశం కావాలి.

అదుగో! ఆయన హెడ్మాస్టరుగారు.

ఆయనతో మాట్లాడండి!

[ఈ] నమస్కారం. బాగున్నారా?

బాగున్నాను. ఈ పాప ఎవరు ?

మా అన్న కూతురు

పాపా! నీ పేరేమిటి?

పాపకు ఇంకా మాటలురావు. పాప పేరు కమల.

పాప, పాప పేరు రెండూ బాగున్నాయి.

[ఉ] వాడు మీ అబ్బాయా?

అబ్బే, కాదు. వాడు మా పక్కింటి వాళ్ల అబ్బాయి.

వాళ్ల నాన్న పేరేమిటి?

సుబ్రహ్మణ్యం. జాతీయబ్యాంకులో పనిచేస్తున్నాడు.

[ఊ] ఇది మీ పుస్తకమా?

కాదు.

మరెవరిది?

అది మా స్నేహితుడిది.

మీ స్నేహితుడెవరు?

ప్రసాదరావు.

ఇది ప్రసాదరావు సొంత పుస్తకమా?

అవును.

[ఋ] వీళ్లు ఎవరి పిల్లలు?

వీడు మా అబ్బాయి. వీళ్లిద్దరూ మా చెల్లెలి పిల్లలు.

వాళ్లు ముగ్గురూ మా అన్నగారి పిల్లలు.

ఆ నలుగురూ పక్కింటి వాళ్ల పిల్లలు.

మీకు ఎంతమంది పిల్లలు?

నాకు వీడొక్కడే.

[ఎ] మీరు ఎంతమంది అన్నదమ్ములు?

మేం ఇద్దరం.

అక్క చెల్లెళ్లు!

ఒక్క చెల్లెలు.

చిన్న కుటుంబమే!

అవును. మాది చిన్నకుటుంబం. చింతలు లేని కుటుంబం.

[ఏ] ఇవి ఎన్ని రూపాయలు?

వంద రూపాయలపై చిలుకు.

ఖచ్చితంగా ఎంత?

నూట ఎనిమిది రూపాయల ముపాఎవలా.

ఇవ్వాళ ఎన్నోతేదీ?

ముప్ఫయ్యో తేదీ.

ముప్ఫయ్యో తేదీనాడు నీ దగ్గర ఇంత డబ్బు ఎక్కడిది?

హర్యానా లాటరీలో వచ్చింది.

[ఐ] ఈ గడియారం ఎవరిది?

నాకు తెలీదు. నాది మాత్రం కాదు.

ఇది రవి గడియారమా?

కాదు. ఆయన గడియారం కొంచెం పెద్దది.

మరి ఎవరిది?

వేణు గడియారం కొంచెం చిన్నది. ఇది అతనిదీ కాదు.

మరి, ఎవరిదబ్బా!

సరె! ప్రస్తుతానికి ఇది మనదే.

[ఒ] ఆ పుస్తకం నాది.

దా ని మీద నా పేరుంది.

మీ పేరేమిటి?

నా పేరు రాజారెడ్డి.

భలే తమాషాగుందే!

నా పేరు కూడా రాజారెడ్డే.

అయితే అది ఎవరి పుస్తకం అయినట్లు?

[ఓ] మీరు ఈ ఊళ్లో ఏం చేస్తున్నారు?

నేను ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాను.

మీ రెక్కడ ఉంటున్నారు?

ఇందిరా నగర్‌లో ఉంటున్నాను.

అద్దె ఇల్లా? సొంత ఇల్లా?

అద్దె ఇల్లేనండీ!

అద్దెంత?

నాలుగు వందల యాభై రూపాయలండీ!

ఎన్నిగదులు ఉన్నాయి?

రెండు గదులు; చిన్నవంటిల్లు; స్నానాల గది;

ఇంటి ముందూ వెనకా కొంచెం ఖాళీ స్థలం ఉంది.

ఆయితే పర్వాలేదు.

[ఔ] నమస్కారమండీ!

నమస్కారం, రా కూర్చో.

నా పేరు వెంకటేశ్వర్లు! నేను శారదా ఉన్నతపాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను . నేను ప్రభుత్వ స్కాలర్‌షిప్ కోసం ప్రయత్నం చేస్తున్నాను. దయచేసి ఈ కాగితాల మీద సంతకాలు పెట్టండి!

నీ లాంటి విద్యార్థులంటే నాకు చాలా ఇష్టం. తప్పకుండా

సహాయం చేస్తాను.

వెళ్లొస్తానండీ!

మంచిది బాబూ! వెళ్లిరా!

[క] మీరు రేపు సాయంత్రం మా బడికి రండి!

ఎందుకు?

మా బళ్లో నృత్యప్రదర్శన ఉంది. నాటకపోటీలు కూడా ఉంటాయి. మీరు తప్పకుండా రండి! కలిసి చూద్దాం.

ఎన్ని గంటలకు?

సాయంత్రం ఆరున్నరకు.

సరే! తప్పకుండా వస్తాను.

[ఖ] ఆ ముసలాయన ఎవరు?

మా తాతగారు?

నీళ్ల తెస్తున్నారు.

ఆయన వయస్సెంత?

దాదాపు డెబ్బై ఏళ్ళు.

ఈ వయస్సులో ఆయన పని

చెయ్యకూడదు. నీకు తెలుసా?

తెలుసు.

మరి ఆయనెందుకు పని చేస్తున్నారు? ఆయనకి

విశ్రాంతి అవసరం కదా!

నిజమే! కాని ఆయన ఎవరిమాటా వినడు.

పని చెయ్యడమంటే ఆయనకు సరదా.

[గ] మీకు ఎంత డబ్బు కావాలి?

అబ్బే! ఎక్కువ అక్కర్లేదు. వంద రూపాయలు

ఇవ్వండి! ప్రస్తుతానికి చాలు.

మళ్లీ మీరెప్పుడు తిరిగి ఇస్తారు?

వారం రోజులు గడువు ఇవ్వండి.

సరే! ఇవిగో వంద రూపాయలు.

[ఘ] డాక్టరు గారూ! నేనేం తినాలి?

మీ ఆరోగ్యం సరిగాలేదు. మీరు రొట్టెలు

తినకండి! కొంచెం గంజి తాగండి! పర్వాలేదు. కాని

కాఫీ, టీలు తాగొద్దు. ఎక్కువ పళ్లు తీసుకోండి.

నేను మిఠాయి తినవచ్చా?

మిఠాయి మాత్రం తినకండి. అది చాలా ప్రమాదం.

[చ] నాన్నగారూ! నేనూ అక్కయ్య సినిమాకి వెళ్తున్నాం.

సినిమాకి వెళ్లకండి!

ఎందుకు!

ఇవ్వాళ మా స్నేహితుడు ఒకాయన సిమ్లానుంచి

వస్తున్నాడు

సరే!

[ఛ] మీరు ఇంగ్లీషు పాఠం రాస్తున్నారా?

లేదు రాయడం లేదు.

మరేం రాస్తున్నారు?

తెలుగు పాఠం రాస్తున్నాను.

గోపి ఏం చేస్తున్నారు?

ఏదో ఆలో చిస్తున్నాడు.

[జ] నాకు తెలుగు పుస్తకం కావాలి.

నేను ఇప్పుడు అదే చదువుతున్నాను.

అయితే నాకు రేపు ఇవ్వండి!

రేపు మా తమ్ముడికి కావాలి.

మీ తమ్ముడికా? అతనికెందుకు?

వాడు కూడా తెలుగు నేర్చుకొంటున్నాడు.

అయితే మీ అన్నదమ్ములిద్దరూ తెలుగు నేర్చుకొంటున్నారా? బాగుంది.
మరోమాట. మాకిద్దరికీ ప్రభుత్వం విద్యార్థి వేతనం కూడా ఇస్తోంది.

ఇది మరీ బాగుంది. ఇంతకీ నాకు తెలుగు పుస్తకం

ఎప్పుడిస్తారు? చెప్పండి!

క్షమించండి! నేను పుస్తకం ఇవ్వలేను. మీరు ఇంకోచోట

ప్రయత్నించండి!

[ఝ] ఈ ఊళ్లో మంచి సినిమాహాలు ఏది?

మనోరమ.

నాకు దారి తెలీదు. కొంచెం చెప్పండి!

మీకు ఈ ఊరు మొత్తం తెలుసా?

తెలీదు కాని, పెద్ద బజారు, గడియార స్తంభం, బస్టాండు తెలును.

అయితే జాగ్రత్తగా వినండి! గుడికి కుడిపక్క సందులో

మనోరమ హాలు ఉంది.

చాలా దూరం కదూ !

కాదు. మీరు ఊరికి కొత్తకదా ! రిక్షాలో వెళ్లండి.

అవును. అదే మంచిది.

[ట] నిన్న సాయంత్రం నువ్వు ఎక్కడికి వెళ్లావు?

బజారుకి.

దేనికి?

పుస్తకం కొనడానికి. కాని పుస్తకం దొరకలేదు.

నువ్వొక్కడివే వెళ్లావా?

లేదు నాతో పాటు మానాన్నగారు కూడావచ్చారు.

అరే! నేను నిన్ను ఒక్కణ్ణే బజార్లో చూశాను.

నువ్వు నన్ను చూశావా?

అవును.

[ఠ] మీకు ఈ ఇల్లు మొత్తం కావాలా?

అక్కర్లేదు. నాకు ఆ రెండు గదులు చాలు.

సరే! మీరు ఆ గదుల్లో ఉండండి! ఆయన్ను

ఈ గదిలో ఉండనివ్వండి!

సరేనండి!

[డ] నేను రేపు సాయంత్రం ఊరికి వెళ్తాను.

వచ్చేటప్పుడు నాకు ఒక బుట్ట మామిడి పళ్లు తేండి!

మామిడి పళ్లు మీకు ఇష్టమా?

నా కోసం కాదు. మా విశ్వనాథం కోసం.

ఢ] నా దగ్గర ఆరు రూపాయలు ఉన్నాయి. సినిమాకి పోదాం వస్తావా?

చూడు రమేష్! నా దగ్గర ఇప్పుడు ఒక్క పైసా కూడా లేదు.

టికెట్టు నేను కొంటాను. రా పోదాం.

నేను రాను. రేపు నాకు మా ఊరి నుండి డబ్బు

వస్తుంది. అప్పుడు వెళ్దాం.

రేపు ఆ సినిమా ఉండదు.

ఏం పరవాలేదు. ఇంకో సినిమాకి పోదాం.

[ణ] నేను బృందావన్ గార్డెన్సుకు పోతున్నాను. నువ్వుకూడా వస్తావా?

నేను రాను. ఇవ్వాళ మా మాస్టరుగారు మా ఇంటికి రావచ్చు!

మీ అన్నయ్య ఇంట్లో ఉన్నాడు కదా!

ఉన్నాడు.

అయితే ఇంకేం? మాస్టరుగారు మీ అన్నతో

మాట్లాడు తాడు. రా! పోదాం.

మా అన్నకు కోపం వస్తుంది. నేను రాను.

[త] మంత్రిగారు మాట్లాడుతున్నారు.

సోదర సోదరీమణులారా! మనందరం కష్టపడి పని చెయ్యాలి. దేశాభివృద్ధిని సాధించాలి. ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్య సదపాయాలు కలుగజేయాలి.

'అవు సోదరా! తక్కువ మాట్లాడాలి. ఎక్కువ చెయ్యాలి' అన్నాడు ఒక శ్రోత.

పాఠం. 28

దేశభక్తి



దేశమును ప్రేమించుమన్నా!
మంచియన్నది పెంచుమన్నా!
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్!
గట్టిమేల్ తలపెట్ట వోయ్!

పాడిపంటలు పొంగి పొర్లే
దారిలో నువు పాటుపడ వోయ్!
తిండి కలిగితే కండ కలదోయ్!
కండ కలవాడేను మనిషోయ్!

స్వంత లాభము కొంతమానుకు
పొరుగు వారికి తోడు పడవోయ్!
దేశమంటే మట్టికాదోయ్!
దేశమంటే మనుషులోయ్!

చెట్టపట్టాల్ పట్టుకొని దే
శస్థులంతా నడువవలెనోయ్!
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నియు మెలగవలెనోయ్!

మతం వేరయితేను ఏమోయ్?
మనసు ఒకటై మనుషులుంటే
జాతమన్నది లేచి పెరిగీ
లోకమున రాణించునోయ్!

గురజాడ అప్పారావు (1910)

పాఠం. 29

నీతి పద్యాలు

(అ) అల్పుడెపుడు బల్కునాడంబరముగాను,
నజ్జనుండు బల్కు చల్లగాను;
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
విశ్వదాభిరామ! వినురవేమ!

(ఆ) గంగి గోవుపాలు గరిటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తి గల్గు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ! వినురవేమ!

(ఇ) నీటిలోన మొసలి నిగిడి యేనుగు బట్టు
బైట కుక్కచేత భంగపడును
స్థాన బలిమి కాని తన బల్మి కాదయా
విశ్వదాభిరామ! వినురవేమ!

(ఈ) మేడి పండు చూడ మేలిమై యుండును
పొట్ట విచ్చి చూడ పురుగులుండు;
పిరికివాని మదిని బింకమీలాగురా!
విశ్వదాభిరామ! వినురవేమ!

(ఉ) తల్లిదండ్రులందు దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్ట నేమి?
పుట్టలోన చెదలు పుట్టదా? గిట్టదా?
విశ్వదాభిరామ! వినురవేమ!
* * * * * * * * * *

(ఊ) అక్కరకు రాని చుట్టము
మ్రొక్కిన వరమీని వేల్పు, మోహరమున దా
నెక్కిన బారని గుర్రము
గ్రక్కున విడువంగవలయు గదరా సుమతీ!

(ఋ) ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

(ఎ) తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

(ఏ) ఎప్పుడు సంపద గలిగిన
నప్పుడె బంధువులు వత్తురదియెట్లన్నన్
దెప్పలుగ చెరువు నిండిన
గప్పలు పదివేలు చేరు గదరా సుమతీ!

(ఐ) పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా
పుత్రుని గనుగొని పొగడగ
పుత్రోత్సాహంబు నాడె పొందుర సుమతీ!

పాఠం. 30

నీతి కథలు

1. ఏడుగురు కొడుకులు



అనగా అనగా ఒక రాజు.

ఆ రాజుకు ఏడుగురు కొడుకులు.

ఏడుగురు కొడుకులు ఏటికెళ్లారు.

ఏడు చేపలు తెచ్చారు.

వాటిని ఎండబెట్టారు.

అందులో ఒక చేప ఎండలేదు.

చేపా! చేపా! ఎందుకు ఎండలేదు?

గడ్డి మోపు అడ్డం వచ్చింది.

మోపా! మోపా! ఎందుకు అడ్డం వచ్చావు?

ఆవు నన్ను మేయలేదు.

ఆవూ! ఆవూ! ఎందుకు మేయలేదు?

పాలేరు మేపలేదు

పాలేరా! పాలేరా! ఎందుకు మేపలేదు?

అవ్వ బువ్వ పెట్టలేదు.

ఆవ్వా! అవ్వా! ఎందకు బువ్వ పెట్టలేదు?

పిల్లవాడు ఏడ్చాడు.


పిల్లవాడా! పిల్లవాడా! ఎందుకు ఏడ్చావు?

చీమ కుట్టింది.

చీమా! చీమా! ఎందుకు కుట్టావు?

నా బంగారు పుట్టలో వేలు పెడితే కుట్టనా!

2. నక్క - ద్రాక్ష పళ్లు



అనగా అనగా ఒక నక్క

అది ఒకరోజు షికారుకు బయల్దేరింది.

దోవలో ఒక ద్రాక్ష తోటను చూసింది.

తోటలో ద్రాక్షపళ్లు గుత్తులు గుత్తులుగా వేలాడుతున్నాయి.

నక్కకు వాటిని తినాలనిపించింది.

వెంటనే తోటలోకి వెళ్లింది.

ద్రాక్ష పళ్లను అందుకోబోయింది.

అవి అందలేదు.

పైకి ఎగిరింది.

అయినా అందలేదు.

నక్క వెల్లికిలా పడింది.

మరోసారి ఎగిరింది.

ఇంకోసారి ఎగిరింది.

ద్రాక్షపళ్లు మాత్రం అందలేదు.


'ఇక ఎగరడం, పడటం నా వల్ల కాదు.

అందని పళ్లు నాకొద్దు.

ఇవి పుల్లగా ఉంటాయి' అనుకొంటూ నక్క వెళ్లిపోయింది.

'అందని పళ్లు పుల్లన'.

3. దురాశ



అనగా అనగా ఒక ఊరు.

ఒకరోజు ఒక కుక్క తిండి కోసం బయలుదేరింది.

అది ఊరంతా తిరిగింది.

ఒకచోట కసాయి అంగడి కనిపించింది.

అంగడి ముందు ఒక మాంసపు ముక్క పడి ఉంది.

దాన్ని నోటకరచుకొని బయలుదేరింది.

దారిలో ఒక చిన్న కాలువ అడ్డం వచ్చింది.

దాని మీద కొయ్యవంతెన ఉంది.

కుక్క ఆ వంతెన పైకి వచ్చింది.

అది నడుస్తూ కాలువలోకి చూసింది.

నీళ్లలో దాని నీడ దానికి కనబడింది.

అది వేరే కుక్క అని తలచింది.

దాని నోట్లో మాంసపు ముక్క ఉంది.

ఆ ముక్క కూడా తనకు కావాలనుకొంది.

వెంటనే అది భౌ భౌ మని అరిచింది.

అంతే!

నోట్లో ఉన్న మాంసపు ముక్క నీళ్లలో పడింది.

దాని వెంట కుక్క కూడా నీళ్లలోకి దూకింది.

వేరొక కుక్క మాత్రం దానికి కనిపించలేదు.

అత్యాశకుపోయి ఉన్నదాన్ని పోగొట్టుకొంది.

కుక్క నిరాశతో ఇంటికి చేరుకొంది.

'దురాశ దుఃఖానికి చేటు'.

4. ఉపాయం



అనగా అనగా ఒక ఊరు.

ఆ ఊళ్లో ఒక కాకికి బాగా ఆకలివేసింది.

అది తిండికోసం ఊరంతా తిరిగింది.

ఒకచోట కొంచెం అన్నం దొరికింది.

దాన్ని గబగబ తినేసింది.

కాకికి ఆకలి తీరింది కాని, దప్పిక తీరలేదు.

నీళ్ల కోసం వెతికింది.

దగ్గర్లో ఎక్కడా నీళ్లు కనిపించలేదు.

చూడగా చూడగా దానికి ఒక కుండ కనిపించింది.

ఆ కుండలో నీళ్లు అడుగున ఉన్నాయి.

అయితే దానికి ఆనీళ్ళు అందలేదు.

అది చాలా సేపు ఆలోచించింది.

దానికి ఒక ఉపాయం తట్టింది.

వెంటనే చిన్న చిన్న రాళ్ల తెచ్చి కుండలో వేసింది.

నీళ్ల పైకి వచ్చేస్తున్నాయి.


అలా నీళ్ల పైకి వచ్చే దాకా రాళ్లను వేసింది.

కాకికి నీళ్ల తేలికగా అందాయి.

వాటిని తాగి కాకి సంతోషంగాఎగిరిపోయింది.

'ఉపాయంతో పనులు సాధించవచ్చు'

5. ఐకమత్యం



అనగా అనగా ఒక ఊరు.

ఆ ఊళ్లో ఒక రైతు.

ఆయనకు నాలుగు ఎద్దులు ఉండేవి.

అవి ఎంతో కలిసి మెలిసి ఉండేవి.

అవి ఒకరోజు మేతకోసం పక్కనే ఉన్న అడివికి పోయాయి.

వాటిని ఒక సింహం చూసింది.

ఎద్దులు బాగా బలిసి ఉన్నాయి.

సింహానికి నోరూరింది.

వెంటనే సింహం వాటి మీదికి దూకింది.

అవి కలిసికట్టుగా సింహాన్ని ఎదిరించాయి.

సింహం భయపడి వెనుదిరిగింది.

ఇదంతా ఒక నక్క చూసింది.

అది సింహం దగ్గరికి వచ్చింది.

'మృగరాజా! నేను నీకు సాయం చేస్తాను' అంది.

సింహం 'సరే ' అంది.

తర్వాత నక్క ఆ ఎద్దుల్ని విడివిడిగా కలిసింది.

ఒకదాని మీద మరోదానికి చాడీలు చెప్పింది.

అందువల్ల ఎద్దుల మధ్య విరోధం వచ్చింది.

అవి పోట్లాడుకొని విడిపోయాయి.

తర్వాత సింహం ఒక్కొక్క దాన్ని పట్టి తినేసింది.

'కలిసి ఉంటే కలదు సుఖం'